ప్రజాజ్యోతి
మంగళవారం 12 మే 2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

## జనగణన గృహ జాబితా ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి...

- మే 11 నుంచి జూన్ 9 వరకు జిల్లాలో గృహ జాబితా సర్వే నిర్వహణ
- ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి
- పెద్దకల్వల గ్రామంలో జనగణన కార్యక్రమం, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



02







# హిందూ ఏక్తా యాత్రకు సర్వం సిద్ధం

02

## రాష్ట్రం నలుమూలల నుండి తరలి రానున్న కాషాయ శ్రేణులు

హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర"కు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుండి కాషాయ శ్రేణులు, హిందుత్వ వాదులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండగా, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సమేతంగా యాత్రలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారు.

# హిందూ ఏక్తా యాత్రకు సర్వం సిద్ధం

- **రాష్ట్రం నలుమూలల నుండి తరలి రానున్న కాషాయ శ్రేణులు**

**కరీంనగర్ బ్యూరో, మే 11( ప్రజాజ్యోతి )**

: హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 12న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "హిందూ ఏక్తా యాత్ర"కు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుండి కాషాయ శ్రేణులు, హిందుత్వ వాదులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానుండగా, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కుటుంబ సమేతంగా యాత్రలో పాల్గొనేందుకు ఆసక్తి చూపుతున్నారు.

హిందువుల ఐక్యతే లక్ష్యంగా సుమారు 16 ఏళ్ల క్రితం గుప్పెడు మందితో ప్రారంభమైన "హిందూ ఏక్తా యాత్ర" ప్రస్తుతం వేలాది మందిని ఆకర్షిస్తున్న భారీ కార్యక్రమంగా రూపుదిద్దుకుంది. ప్రతి ఏడాది యాత్రకు హాజరయ్యే వారి సంఖ్య పెరుగుతుండగా, ఈసారి గత సంవత్సరాల కంటే మరింత భారీగా జనసందోహం ఉంటుందని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఈ సందర్భంగా కాషాయ శ్రేణులు, కార్పొరేటర్లు ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ప్రజలను ఆహ్వానిస్తున్నారు. కరపత్రాల పంపిణీతో పాటు గోడలపై వాల్ పెయింటింగ్స్ ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా విస్తృత ప్రచారం కొనసాగుతోంది. వేసవి దృష్ట్యా యాత్రలో పాల్గొనే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీరు, మజ్జిగ, ఆహార పానీయాలు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేశారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధి నుండి తరలివచ్చే భక్తులకు ప్రత్యేక రవాణా సదుపాయాలను కూడా కల్పిస్తున్నారు.మంగళవారం సాయంత్రం 4 గంటలకు కరీంనగర్‌లోని వైశ్య భవన్ వద్ద యాత్ర ప్రారంభం కానుంది. ప్రారంభ సభలో బండి సంజయ్ కుమార్ హిందుత్వ వాదులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. అనంతరం వైశ్య భవన్ నుంచి ప్రారంభమయ్యే





ర్యాలీ రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, గంజ్, కమాన్, వన్‌టౌన్, వెంకటేశ్వర టెంపుల్, అమరవీరుల స్థూపం, జయశంకర్ సర్కిల్ మీదుగా తిరిగి వైశ్య భవన్‌కు చేరుకోనుంది.ఈ యాత్రలో వివిధ కుల సంఘాలు, వృత్తి సంఘాలు, ధార్మిక సంస్థలు, కళాకారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొననున్నారు. రాజకీయాలకు అతీతంగా హిందువులందరూ




పాల్గొనాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

యాత్రలో భాగంగా ప్రత్యేక కళారూపాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకోనున్నాయి. కేరళ నుండి హనుమంతుడు రూపకాలు, డప్పు వాయిద్య కళాకారులు రానుండగా, హైదరాబాద్ నుండి శ్రీరాముడి విగ్రహాలు, ఢిల్లీ నుండి ప్రత్యేక వేషధారణలతో కళాకారులు పాల్గొననున్నారు. సిరిసిల్ల నుండి ప్రత్యేక ధ్వజాలు తీసుకురానున్నారు

## జిల్లా పరిషత్ పాఠశాలలో విద్య వారోత్సవాల్లో హరితహారం..

- **జడ్‌పిహెచ్‌ఎస్ లో పాఠశాలలో మొక్కలు నాటిన సర్పంచ్ రవీందర్రావు**

**ముత్తారం, మే 11(ప్రజా జ్యోతి)**

మండలంలో ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర విద్య వారోత్సవాల సందర్భంగా ముత్తారం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవీందర్రావు మాట్లాడారు విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం. పద్మాదేవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అమ్ము శ్రీనివాస్, పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పాఠశాల పరిసరాలను పచ్చదనంతో అభివృద్ధి చేయాలని నిర్ణయించారు



## బండి సంజయ్ కుటుంబంపై ఆరోపణలు రాజకీయ కుట్రే

- **భాజపా మండలాధ్యక్షులు : ఎడపల్లి పరశురాం**

**బోయినిపల్లి, మే 11(ప్రజా జ్యోతి):**

బోయినిపల్లి మండలం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుటుంబంపై జరుగుతున్న ఆరోపణలు రాజకీయ కుట్రే అని బీజేపీ మండలాధ్యక్షులు ఎడపల్లి పరశురాం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు చెందిన కొందరు నాయకులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ కుమారుడిని లక్ష్యంగా చేసుకొని ఆరోపణలు చేయడం దారుణమని పేర్కొన్నారు. రాజకీయ లాభాల కోసం కుటుంబ సభ్యులను వివాదాల్లోకి లాగడం సరైన విధానం కాదన్నారు. హిందుత్వం, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బండి సంజయ్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ప్రత్యర్థులు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. అసత్య ప్రచారాలను వెంటనే నిలిపివేయాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ సమావేశంలో భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర హోంశాఖసహాయమంత్రి పదవికి బండి సంజయ్ కుమార్ రాజీనామా చెయ్యాలి...




**గంభీరావుపేట మే 11(ప్రజా జ్యోతి);**

గంభీరావుపేటమండల కేంద్రములో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు గాంధ్యాడపు రాజు సోమవారం రోజున మాట్లడుతూ, గత మూడు రోజుల క్రితం జరిగినటివంటి కేంద్ర హోంశాఖ సహాయకా మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరత్ 17 ఏళ్ల మైనర్ అమ్మాయి పై అత్యాచారం చేసిన సంఘటనలో ఫోక్సో కేసు నమోదు చేయడానికి గత మూడు నెలల నుండి బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్లను ఆశ్రయించిన కేసు నమోదు చేయకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం గత మూడు రోజుల క్రితం బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేస్తామని చెప్పే ఫోక్సో కేసు నమోదు చేయడం జరిగింది. అయినా కూడా ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటుఅన్నారు.ఎందుకంటేకేంద్రమంత్రిహోదాల ఉన్న బండి సంజయ్ కుమారుని కేసు నిర్వీర్యం చేయడానికి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధిత మహిళలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించినారు. ఇప్పటికైనా బాధిత మహిళ ఫిర్యాదు మేరకు చట్టపరమైన చర్యలు తీసుకోని వెంటనే సాయి భగీరత్ ను అరెస్టు చేసి శిక్షించాలని, మైనర్ బాలిక కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్నీ కోరారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించడం జరిగింది. అంతేకాకుండ ఈసంఘటకు నైతిక బాధ్యత వహించి మంత్రి పదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేసరు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి నాయకులు లింగన్నగారి దయాకర్ రావు,కొమ్మిరిశెట్టి లక్ష్మణ్, హన్మంతరెడ్డి,చెవుల మల్లేశం,చేరాలా వెంకటస్వామి,పెద్దవేణి వెంకటి,చేరాలా లహరిక నిఖిల్ గౌడ్,నాగరపు దేవేందర్,దోసల శంకర్, కొత్త పల్లి వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు.

**రాయికల్, మే 11 (ప్రజా జ్యోతి)**

నిస్వార్థమైన ప్రేమనందించే అమ్మలందరికీ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాయికల్ పట్టణంలోని స్థానిక సర్దార్ పటేల్ విగ్రహం దగ్గర ఆదివారం మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు మొగిలిపాక మహేశ్ మాట్లాడుతూ.. అమ్మలందరి మొహంలో చిరునవ్వులు చూడటమే మా ఫౌండేషన్ లక్ష్యమనీ, అమ్మ పేరులో ప్రేమని.. పిలుపులో మాధుర్యాన్ని నింపుకున్న అమృత మూర్తి అమ్మా..అందుకే మా ఫౌండేషన్ పేరు "అమ్మ" గా నామకరణం చేశామన్నారు. ఈ లోకాన్ని సృష్టించిన ఆ దేవాది దేవుడు కూడా మానవ రూపం ధరించి అమ్మ కడుపునే పుట్టాడనీ, అమ్మను ఎంత పొగిడినా తక్కువే. త్యాగమూ, ప్రేమా కలిస్తే అందులో నుంచి అమ్మే పుట్టుకొస్తుందనీ,అమ్మకు ప్రత్యామ్నాయం లేదు, అమ్మ ఉన్న చోట అదృష్టం పురి విప్పి ఆడుతుందన్నారు. అనంతరం ఫౌండేషన్ ద్వారా చేసిన సేవలను వివరించారు రాబోయే కాలంలో ఇంకా పలు రకాల సేవలను ఆరంభించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాకేష్ నాయక్, శ్రీనివాస్, గోపి,ప్రవీణ్, చంద్రం, కిరణ్, గణేష్ తదితరులున్నారు.



## కొడిమ్యాలలో జనగణన తొలి దశ ప్రారంభం

**కొడిమ్యాల, మే 11,(ప్రజాజ్యోతి):**

జనగణన-2027 తొలి దశ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ కార్యక్రమం సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా తహసీల్దార్ నరేష్ సూపర్వైజర్ల సమావేశం నిర్వహించి, హౌస్ లిస్టింగ్ నిర్వహణ విధానం, ఫీల్డ్ స్థాయి బాధ్యతలు, సమాచారం సేకరణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ఇంటింటికీ వెళ్లి గృహాల ప్రాథమిక వివరాలను సేకరించనున్నారు. జనగణన విజయవంతానికి ప్రజల సహకారం అవసరమని అధికారులు తెలిపారు. విధుల్లో పాల్గొనే సిబ్బంది అధికారిక గుర్తింపు కార్డులతో విధులు నిర్వహిస్తారని పేర్కొన్నారు.




## విద్యార్థులకు మెరుగైన వసతులే లక్ష్యం

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**బీర్ పూర్, మే11, ప్రజా జ్యోతి:**

సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ గురుకుల విద్యాలయంలోరూ. 42 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం, తహసీల్దార్ వహీదొద్దీన్, ఆర్.ఐ వెంకటేష్, సర్పంచ్ లు చేకుట అరుణ శేఖర్, పుష్పనాథ్, శ్రీనివాస్, సురేందర్, కళాశాల యాజమాన్యం, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు..



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ.

**మేడిపల్లి మే 11 ప్రజా జ్యోతి**

ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏసుగు రమేష్ రెడ్డి నాయకత్వంలో సోమవారం రోజున అర్హులైన వారికి సీఎం సహాయ నిధి నుండి వచ్చిన చెక్కులను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు, అలాగే స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏసుగు రమేష్‌రెడ్డి, కల్వకోట గ్రామ సర్పంచ్ గుగ్గిల రమేష్, ఉప సర్పంచ్ అదే రవితేజ, మాజీ కోఆప్షన్ నెంబర్ యూసుఫ్, ఏఎంసీ డైరెక్టర్ మోబిన్ , నాయకులు అదే రవి, ఫెరోస్, ఎర్ర లక్ష్మీ నరసయ్య, బొద్దు నరేష్, పంచాయతీ కార్యదర్శి ఇళయచంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## శాంతి కమిటీ సమావేశం.....

- సీఐ వెంకటేష్....

**మే 11( ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల ముస్లిం నాయకులతో ప్లీజ్ మీటింగ్ నిర్వహించారు. శాంతి భద్రతలకు విగాతంగ లేకుండా బక్రీద్ పండగను శాంతి యుతంగా నిర్వహించుకోవాలని పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ నాయకులు ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్,ఎస్సై రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లిలో ఉచిత తైక్వాండో వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం

**మేడిపల్లి: మే 11 ప్రజా జ్యోతి**



విద్యార్థుల ఆరోగ్యం, శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు జెడ్పిహెచ్ఎస్ మేడిపల్లిలో ఉచితతైక్వాండోవేసవి శిక్షణ తరగతులు ప్రారంభించారు. శిక్షణ సమయాలు:ఉదయం 6 నుంచి 8 గంటల వరకు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మకిలి దాస్, ఉప సర్పంచ్ అర్జున్, ఎంఈఓ ఆకుల నరసయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం అబ్దుల్ హమీద్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగ సుధారాణి, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీలకు సాన్విక రెడ్డి ఎంపిక

**ఇల్లంతకుంట మే 10 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్ గ్రామానికి చెందిన కొలనూరు సాన్విక రెడ్డి(8) 400 మీటర్ల పరుగు పందెంలో జిల్లా మొదటి స్థానం కైవసం చేసుకుని హౌరా అనిపించింది. వెల్జిపూర్ గ్రామానికి చెందిన కొలనూరు జితేందర్ రెడ్డి-ప్రణీత దంపతుల కూతురు సాన్విక(8) ఫస్ట్ క్లాస్ చదువుతుంది. సిరిసిల్లలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న సాన్విక జిల్లాస్థాయిలో నిర్వహించిన 400 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి అందరిని అబ్బురపరిచింది. దీంతో రాష్ట్రస్థాయిలో జరిగే అథ్లెటిక్ పరుగు పందెం పోటీలకు ఎంపిక అయినట్లుగా నిర్వాహకులు తెలిపారు. సాన్విక ఎంపిక పట్ల తల్లిదండ్రులతో పాటుగా, వెల్జిపూర్ గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, బతుకమ్మ ఘాట్ స్పోర్ట్స్ క్లబ్ ట్రైనర్లు సాయికుమార్, అశోకులు అభినందించారు.

# పోక్సో కేసులో నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి

- మంత్రి కొడుకైనా.. సామాన్యుడైనా చట్టం ముందు అందరూ సమానమే

**ముస్తాబాద్, మే 11:(ప్రజా జ్యోతి):**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిపై నమోదైన పోక్సో కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులు గడిచినా ఇప్పటికీ అరెస్టు చేయకపోవడంపై ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టం ముందు సామాన్యుడైనా, కేంద్రమంత్రి కుమారుడైనా ఒకే విధంగా వ్యవహరించాలని, బాధితురాలికి తక్షణ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, పట్టణ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సైబరాబాద్ పోలీసులు ఈ కేసులో విచిత్ర ధోరణి అవలంబిస్తున్నారని ఆరోపించారు. బాధితురాలి వాంగ్మూలం నమోదు సమయంలో ఒత్తిళ్లు తెచ్చారని, జరిగిన విషయాన్ని పూర్తిగా చెప్పేందుకు అవకాశం ఇవ్వకుండా త్వరగా ముగించాలని దబాయించారని విమర్శించారు. వాంగ్మూలం నమోదు జరుగుతుండగానే పైస్థాయి నుంచి ఫోన్లు రావడం అనుమానాలకు తావిస్తున్నదన్నారు. పోక్సో వంటి అత్యంత సున్నితమైన కేసుల్లో రాజకీయ ప్రభావాలకు తావులేకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వారు కోరారు. బాధితురాలికి పూర్తి రక్షణ కల్పించి, నిందితుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెవుల మల్లేశం, మండల యువజన అధ్యక్షుడు శీలం స్వామి, ముక్క మల్లయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం.....

- సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి....

**ఎల్లారెడ్డిపేట మే 11 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని రాచర్ల బొప్పాపూర్ పి ఎం శ్రీ ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని గ్రామ సర్పంచి ఇల్లందుల గీతాంజలి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గాలి పెల్లి కృష్ణ హరి హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే బడి ఈడు పిల్లలందరూ వేసవిలో శిక్షణ శిబిరం ద్వారా వివిధ కోర్సులు అల్లికలు ,కుట్టు మిషన్ ,డ్రాయింగ్, చిత్రలేఖన పైన ,ఇండోర్ గేమ్స్ పైన సరైన శిక్షణ ఇవ్వబడుతుందని ఆసక్తి గల విద్యార్థులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి మాట్లాడుతూ ప్రభుత్వము ప్రవేశపెట్టిన వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని మంచి నైపుణ్యత పొందాలని విద్యార్థులను ఉద్దేశించు అన్నారు .పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశ పెట్టిన వేసవి శిక్షణ శిబిరాల్లో పిల్లలు తమ శిక్షణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉదయం ఎనిమిది గంటల నుంచి 11 గంటల వరకు శిక్షణ శిబిరం నడుస్తుందని దాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి కృష్ణహరి, ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి ఉపాధ్యాయులు బాలయ్య ,భరత్ ,భాస్కర్ రెడ్డి, చంద్రయ్య, ఉపేందర్ బాలయ్య, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ఘనంగా

**ముస్తాబాద్, మే 11( ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధి పొందిన గంత నరసింహులు నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్ల బాల్ రెడ్డి , పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నరసయ్య , గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ రాంరెడ్డి , మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్యారం రాజు , కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు గంత రాజు , ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు భాను , సీనియర్ నాయకులు వంగ మోహన్ రెడ్డి , దేవిరెడ్డి , వట్టిమాళ్ల రాజేశం , సోషల్ మీడియా యారటి భారత్ , వివిధ గ్రామాల అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు గంత నరసింహులు మాట్లాడుతూ, "సొంత ఇల్లు నిర్మించుకోవడం నా జీవితకాల కల. ఆ కలను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను" అని అన్నారు.



## భోజన్న చెరువుకట్ట ధ్వంసంపై ఆగ్రహం

- గండిపెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్‌కు రైతులు, గ్రామస్తుల వినతి

**పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ప్రజా జ్యోతి:**

పెద్దకల్వల గ్రామంలోని భోజన్న చెరువుకట్టకు జేసీబీ సహాయంతో గండి పెట్టిన ఘటనపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు, ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు గుండవేణ స్వామి ఆధ్వర్యంలో రైతులు బత్తుల అనిల్, బత్తుల కొమురయ్య, నామసాని ఐలయ్య, బత్తుల రవి, గాండ్ల అంజయ్య, జంగిటి కొమురయ్య, అడిచర్ల మూర్తి, సలేంద్ర మహేష్ కుమార్, నంసాని పెద్ద ఐలయ్య, మణిదీప్ తదితరులు కలిసి సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గుండవేణ స్వామి మీడియాతో మాట్లాడుతూ భోజన్న చెరువు గ్రామ ప్రజలు, రైతులు, పశువులు, మత్స్యకారులకు ప్రధాన నీటి వనరుగా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే ఈ నెల 6వ తేదీన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీతో ఉద్దేశపూర్వకంగా చెరువుకట్టకు పెద్ద గండి పెట్టారని ఆరోపించారు. ఈ ఘటన కారణంగా చెరువులోని నీరు వృథాగా పోయే ప్రమాదం ఏర్పడిందని, చెరువు కింద ఉన్న వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొన్నదన్నారు. అలాగే పశువులు, చేపల పెంపకంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే వర్షాకాలంలో ఈ గండి కారణంగా చెరువు పూర్తిగా దెబ్బతిని ప్రాణ, ఆస్తి నష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసిన వారిని వెంటనే గుర్తించి, సంబంధిత జేసీబీపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా చెరువుకట్టకు ఏర్పడిన గండిని అత్యవసరంగా పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## చింతలకుంటపల్లె రైస్ మిల్లు, రహీంఖాన్‌పేట ప్రభుత్వ గోదాములను పరిశీలించిన ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్

**ఇల్లంతకుంట మే10(ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని చింతలకుంటపల్లె రైస్ మిల్లు, రహీంఖాన్‌పేటలోని ప్రభుత్వ గోదాములను సోమవారం రోజు ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, ఏపీఎం కుమారస్వామి సందర్శించారు.ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించి అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడ్ చేసి గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా లారీ కాంట్రాక్టర్ గంప రామ కృష్ణతో మాట్లాడి కొనుగోలు కేంద్రాల వద్ద లారీల కొరత లేకుండా చూడాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఆలస్యం జరగకుండా అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గోదాముల్లో నిల్వల నిర్వహణ, తేమ శాతం, నాణ్యత ప్రమాణాలపై కూడా పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఐరెడ్డి సురేందర్ రెడ్డి, సుధగోని తిరుపతి, ఏఎంసీ సెక్రటరీ హరినాథ్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లందకుంట జెడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ల్యాబ్ ప్రారంభం

**ఇల్లందకుంట, మే 11(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను గ్రామ సర్పంచ్ దార సురేష్ సోమవారం ప్రారంభించారు. పాఠశాల విద్య-ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఈ కార్యక్రమం జరిగింది.అదే సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును మండల తహసీల్దార్ భాస్కరరావు ప్రారంభించారు. అలాగే భవిత కేంద్రాన్ని సర్పంచ్ దార సురేష్‌తో కలిసి ప్రారంభించారు. సర్పంచ్ దార సురేష్ మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో కూచిపూడి, సంగీతం, చిత్రలేఖనం, ఇంగ్లీష్ హ్యాండ్‌రైటింగ్, ఆటలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. రాములు, ప్రధానోపాధ్యాయులు తస్నీన్ నజ్మీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# జనగణన గృహ జాబితా ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మే 11 నుంచి జూన్ 9 వరకు జిల్లాలో గృహ జాబితా సర్వే నిర్వహణ
- ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి
- ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన చెల్లింపులు చేయాలి
- పెద్దకల్వల గ్రామంలో జనగణన కార్యక్రమం, పెద్దపల్లి లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మే 11ప్రజా జ్యోతి;**

జిల్లాలో జనగణన గృహ జాబితా ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో నిర్వహిస్తున్న జనగణన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మే 11 నుంచి జూన్ 9, 2026 వరకు జిల్లాలో జనగణన గృహ జాబితా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గృహ జాబితా సర్వేలో నీటి కనెక్షన్, మరుగుదొడ్డి, ఫోన్, ఇంటర్నెట్ సదుపాయం, ఆహారపు అలవాట్లు తదితర అంశాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నల వివరాలను ఆన్‌లైన్ యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1548 హౌసింగ్ లిస్ట్ బ్లాకులు (HLB) గుర్తించగా, ప్రతి బ్లాక్‌లో సుమారు 300 ఇళ్లు, 800 జనాభా ఉంటుందని తెలిపారు. మే 11 నుంచి ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తారని పేర్కొన్నారు.ఎన్యూమరేటర్లు తప్పనిసరిగా క్యూ ఆర్ కోడ్ ఉన్న ఐడీ కార్డులు వెంట తీసుకెళ్లాలని సూచించారు. ప్రస్తుత ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయం, సాయంత్రం వేళల్లో సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి హౌసింగ్ లిస్ట్ బ్లాక్‌కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి గృహ జాబితా ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రతి ఇంటి వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనగణన చట్టం ప్రకారం ప్రతి ఒక్కరూ వివరాలు అందించాల్సిన బాధ్యత ఉందని, ఎవరూ వివరాలు ఇవ్వకుండా నిరాకరించరాదని స్పష్టం చేశారు. అనంతరం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాంను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.తదుపరి పెద్దపల్లి మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, ఎక్కువ సంఖ్యలో హమాలీలు, అవసరమైన వాహనాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.కొనుగోలు ప్రక్రియ మరింత వేగం పుంజుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్ వంటి ప్రక్రియలను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ స్కూల్‌కు 7 మంది విద్యార్థుల ఎంపిక ...

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్
- రాష్ట్ర స్థాయి ఎంపికల్లో పెద్దపల్లి జిల్లా విద్యార్థులకు అవకాశం
- మే 13, 14 తేదీల్లో కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచన



**పెద్దపల్లి ప్రతినిధి, మే -11 ప్రజా జ్యోతి;**

తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26, 27 తేదీల్లో హనుమకొండలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపికల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన 7 మంది విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 13, 14 తేదీల్లో స్పోర్ట్స్ స్కూల్‌లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే సమయంలో ఆధార్ కార్డు, ఎస్సెస్సీ మెమో, స్పోర్ట్స్ సర్టిఫికెట్లు, ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్‌తో పాటు జిల్లా స్థాయి సర్టిఫికెట్లు, 5 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని, మరిన్ని వివరాలకు 9963960063 నంబర్‌ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల్లో ఆరెల్లి హిమాన్ష్ (గోదావరిఖని), కథెరమల్ల శ్రేనిక్ (అంతర్గాం), కుక్కల శివ కేశవ (అమరనగర్, పెద్దపల్లి),పటి బండ్ల వికుల్ (రామగుండం), గోపతి అనన్య (ఓదెల), తంగెళ్ల శ్రీహిత (సుల్తానాబాద్), చెర్ల ఆకాంక్ష (పెద్దపల్లి) ఉన్నారని తెలిపారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, మే 11 ప్రజా జ్యోతి;**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం గట్టుపల్లి గ్రామానికి చెందిన బి. హన్సిక తనకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసినా తహసిల్దార్ కార్యాలయంలో ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వడం లేదని, స్కాలర్షిప్ దరఖాస్తు చేసుకునేందుకు కుల ధృవీకరణ పత్రం అత్యవసరం అయినందున తనకు వెంటనే కుల ధృవీకరణ పత్రం మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామపంచాయతీకి చెందిన ఆవుల వసంత తనకు ఇంటి నిర్మాణం కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న అనుమతి మంజూరు చేయడం లేదని ఇంటిని నిర్మించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరపాలక సంస్థకు చెందిన లింగం వెంకట్ రెడ్డి అయోధ్య నగర్ పరిధిలో ఇంటి యజమాని రేకుల ఇండ్లు నిర్మించుకుని దానికి తగిన పన్ను మాత్రమే చెల్లిస్తున్నారని, 6 సంవత్సరాల క్రితం ఆ రేకులను తొలగించి స్లాబ్ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ పాత రేకుల ఇంటి పన్ను మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నందున దానిని పరిశీలించి కొత్త ఇంటికి పన్ను పెనాల్టీతో సహ వసూలు చేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించగా రామగుండం మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గంగాధరలో విద్య వారోత్సవలు

**గంగాధర మే 11: (ప్రజా జ్యోతి):**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాల మొదటి రోజు గంగాధర మండలంలో ఫౌండేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు (11052026 నుండి 17052026 వరకు) ఉంటుంది. గంగాధర హైస్కూల్‌లో భవిత యాక్టివిటీ రూమ్, టీజీఎంఎస్ గంగాధరలో సమ్మర్ క్యాంప్, గర్షకుర్తి పాఠశాలలో కిచెన్ షెడ్‌ను సర్పంచ్‌లు పడాల భాగ్యలక్ష్మి, రెండ్ల శ్రీనివాస్, ఆంజనేయులు, మరియు వార్డ్ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అంబటి రజిత, ఎంపీడీఓ దమ్మాని రాము, ఎస్సై వంశీకృష్ణ, ఎంఈఓ ఏనుగు ప్రభాకర్ రావు, పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. సమ్మర్ క్యాంప్ సందర్భంగా ఎంపీడీఓ దమ్మాని రాము మాట్లాడుతూ...విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకొని కళలు, క్రాఫ్ట్స్, సంగీతం, క్రీడలు, రచనా నైపుణ్యాలు మరియు ఇతర సృజనాత్మక అంశాలను నేర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. 25052026 న జరిగే ముగింపు కార్యక్రమంలో తమ ప్రతిభను ప్రదర్శించాలని తహశీల్దార్ అంబటి రజిత విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పద్మ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ప్రజా ప్రభుత్వంలో నిరుపేదల సొంతింటి కల సాకారం

- సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి

**గంగాధర మే 11: (ప్రజా జ్యోతి):**

నిరుపేదల సొంతింటి కల సాకారం కావడమే నిజమైన అభివృద్ధి అని గంగాధర గ్రామ సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని గొల్లపెల్లి లత సత్తయ్య దంపతులు తెలంగాణ ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న సర్పంచ్, లబ్ధిదారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు (కొత్త బట్టలు) అందజేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. నిరుపేదలకు పక్కా గృహాలు కల్పించాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరో కుటుంబాల్లో వెలుగులు నింపుతోందన్నారు. ఒక సామాన్య కుటుంబం తమ కష్టార్జితంతో, ప్రభుత్వ సహకారంతో సొంతింటిని నిర్మించుకోవడం ఎంతో సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. తమ ఇంటి గృహప్రవేశానికి విచ్చేసి, కొత్త బట్టలు పెట్టి గౌరవించిన సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్నకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ యశ్వంత్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం వెంకటేశం,మంత్రి మహేందర్,జంగిలి మహేష్,గంగాధర రమేష్ పాల్గొన్నారు.



## నూతనదంపతులనుఆశీర్వాదించిన వేములవాడ ఏమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్.

**వేములవాడ,మే,11:ప్రజాజ్యోతి.**

సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలంలోని నూకల మర్రి గ్రామంలోని సిరిసిల్ల సెస్ ఆఫీస్ లో పని ఏ ఇ లుగా పని చేయుచున్న లక్కాకుల రాజు లక్కాకుల ఝాన్సీల పెళ్ళి జరి గిన శుభ సందర్బంగా దంపతు లను ప్రభుత్వ విప్ వేములవాడ ఏమ్మెల్యే ఆది శ్రీనివాస్ దంపతు ల స్వగృహం కు విచ్చేసి వారికి దీ వెనలు అంద చేయడం జరిగింది రాజు మరియు ఝాన్సీ ఇద్దరు గవర్నమెంట్ ఉద్యో గులు కావడం సంతోషం. ఇద్దరు కూడా సెస్ లో ఏ ఇ గాపనిచేస్తున్నందుకువారిని అభినందించారు ఈ కార్యక్రమం లో ఏమ్మెల్యే వెం ట మండల కాంగ్రెస్ పార్టీ వేముల వాడ రూరల్ అధ్యక్షుడు వకుళ భరణం శ్రీనివాస్ ఏ ఎం సి డైరెక్ట ర్ పాలకుర్తి పరిశరాములు గౌడ్ కాంగ్రెస్ నాయకులు సోమినేని బాలు రోమాల ప్రవీణ్ కుమార్ స త్తయ్యఉన్నారు



## పెద్దపెల్లిలో మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన సదస్సు వేధింపులు, సైబర్ మోసాలపై అప్రమత్తం గా ఉండాలని సూచించిన ఎస్ఐ లావణ్య

**పెద్దపెల్లి ప్రతినిధి, మే 11 ప్రజా జ్యోతి;**

మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు పెద్దపెల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపెల్లి జాగృతి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇన్‌చార్జ్ ఎస్ఐ లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, జనసమ్మర్ధ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ సిబ్బంది నిరంతరం పహారా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు లోనై సైబర్ మోసాలు, ఆన్‌లైన్ లోన్ యాప్‌ల బారిన పడవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. మహిళలు ప్రమాద పరిస్థితులు లేదా బెదిరింపులు ఎదురైన సందర్భాల్లో వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలిక ఫిర్యాదు కేసులో బండి భగీరథ్ ఎక్కడ..?

- **చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**
- **భగీరథ్ ను వెంటనే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలి.**
- **రాజకీయ ప్రభావం కాదు.. మైనర్ బాలికకు న్యాయం ముఖ్యం.**



**గంగాధర మే 11: (ప్రజా జ్యోతి):**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై 17 ఏళ్ల మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు పెట్‌బషీర్బాగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు కావడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందని, కాంగ్రెస్ నాయకులు నోరెందుకు మెదపడం లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గంగాధర మండలం మధుర నగర్లో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సుంకే మాట్లాడుతూ... మైనర్ బాలిక ఫిర్యాదు వంటి అత్యంత సున్నితమైన అంశంలో ప్రభుత్వం, పోలీసులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితురాలికి తక్షణ న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మైనర్ బాలిక ఫిర్యాదు నమోదై కేసు ఉన్నప్పటికీ బండి భగీరథ్ ఇప్పటికీ ఎక్కడ ఉన్నాడు..? ఎందుకు అరెస్టు చేయడం లేదు..? చట్టం సామాన్యులకు ఒకలా, అధికార పార్టీలకు మరోలా అమలవుతుందా..? అని, సుంకె ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి అమ్మనవుతా అని కవితక్క నాడు ప్రగల్భాలు పలికి, నేడెందుకు మౌనం వహిస్తుంది అని అన్నారు. బాధితురాలికి అన్యాయం చేయాలని మధ్యవర్తిత్వం వహించిన సంగప్పపై కూడా చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల భద్రత, బాలికల రక్షణ గురించి గొప్పలు చెప్పుకుంటూ ఇలాంటి కీలక వ్యవహారాల్లో ఎందుకు మౌనం పాటిస్తోందని మండిపడ్డారు. బీజేపీ భేటీ బచావో నినాదం నిజమే అయితే బండి సంజయ్ ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారు. బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, రాజకీయ ఒత్తిళ్లు లేదా హోదాలు పక్కనపెట్టి వెంటనే బండి భగీరథ్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మైనర్ బాలికకు న్యాయం జరగకపోతే ప్రజల్లో చట్టంపై విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించారు. పోలీసులు పూర్తి పారదర్శకతతో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి భరోసా కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళా, బాలల రక్షణ విషయంలో మాటలు కాకుండా చేతల్లో చూపించాలని సుంకె స్పష్టం చేశారు. ఈ కేసు రాష్ట్రంలోనే సంచలంగా అయితే కూడా కాంగ్రెస్, మహిళా మంత్రులు, నాయకులు మౌనం ఎందుకు వహిస్తున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించారు. నిన్నటి మోడీ సభలో భడే భాయ్, చోటే బాయ్ బంధం మరోసారి బయటపడిందని అన్నారు. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# బంగారం కొనొద్దు దుబారా ఖర్చులు వద్దు ప్రధాని మోడీ మాట పాటిద్దాం

**వేములవాడ,మే,11:ప్రజాజ్యోతి.**

దేశంలో పెరుగుతున్న అంతర్జాతీయ ఆర్థిక ఒత్తిళ్లు, ముడి చమురు ధరల భారం, విదేశీ మారక నిల్వల పరిరక్షణ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కీలక సూచనలు చేసినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. హైదరాబాద్ పర్యటనలో భాగంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన బీజేపీ బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని మోదీ.. దేశ ఆర్థిక స్థిరత్వం కోసం ప్రజలు కొంతకాలం త్యాగాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చినట్లు సమాచారం.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, పశ్చిమాసియా ఉద్రిక్తతలు, అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ ధరల పెరుగుదల కారణంగా భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్నారు. ఈ పరిస్థితుల్లో దేశ ప్రజలు అవసరం లేని ఖర్చులను తగ్గించుకోవాలని, ముఖ్యంగా బంగారం కొనుగోళ్లను కొంతకాలం పూర్తిగా నిలిపివేయాలని సూచించినట్లు తెలుస్తోంది.

**"ఏడాది పాటు బంగారం కొనకండి"**

భారతదేశం ప్రపంచంలోనే అత్యధికంగా బంగారం దిగుమతి చేసుకునే దేశాల్లో ఒకటని ప్రధాని పేర్కొన్నట్లు సమాచారం. భారీగా బంగారం దిగుమతులు జరగడం వల్ల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడి పెరుగుతోందని తెలిపారు. అందుకే పండుగలు, వివాహాలు, శుభకార్యాల పేరుతో అధికంగా బంగారం కొనుగోలు చేయకుండా ప్రజలు నియంత్రణ పాటించాలని విజ్ఞప్తి చేశారు.

"గతంలో దేశం సంక్షోభాల్లో ఉన్నప్పుడు ప్రజలు బంగారం దానం చేసేవారు.. ఇప్పుడు కనీసం కొంతకాలం బంగారం కొనకుండా దేశానికి సహకరించండి" అని ప్రధాని వ్యాఖ్యానించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

**పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించండి**

ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరుగుతున్నా..కేంద్ర ప్రభుత్వం ప్రజలపై అదనపు భారం వేయకుండా చర్యలు తీసుకుంటోందని ప్రధాని వెల్లడించినట్లు సమాచారం. అయితే ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, మెట్రో రైళ్లు, బస్సులు వంటి ప్రజా రవాణాను ఎక్కువగా ఉపయోగించాలని సూచించారు.




ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచాలని, కార్ పూలింగ్ అలవాటు చేసుకోవాలని, సరుకు రవాణాలో గూడ్స్ ట్రైన్లను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. "పెట్రోల్, డీజిల్ ఆదా చేయడం అంటే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడడమే" అని ప్రధాని అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

**మళ్లీ వర్క్ ఫ్రమ్ హోమ్ అవసరం**

కరోనా సమయంలో అమలు చేసిన వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం వల్ల ఇంధన వినియోగం గణనీయంగా తగ్గిందని ప్రధాని గుర్తు చేసినట్లు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ అవసరమైతే ఆన్‌లైన్ సమావేశాలు, వర్చువల్ మీటింగ్‌లు, ఇంటి నుంచే పని చేసే విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

ట్రాఫిక్ తగ్గడం, ఇంధన వినియోగం తగ్గడం, కాలుష్యం నియంత్రణ వంటి ప్రయోజనాలు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా సాధ్యమవుతాయని పేర్కొన్నట్లు తెలుస్తోంది

**స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వండి**

విదేశీ వస్తువులపై ఆధారపడటం తగ్గించి "స్వదేశీ" ఉత్పత్తులను వినియోగించాలని ప్రధాని పిలుపునిచ్చినట్లు సమాచారం. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు.

అలాగే విదేశీ టూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్స్, లగ్జరీ ఖర్చులను కొంతకాలం వాయిదా వేసుకోవాలని సూచించారు. విదేశీ మారక ద్రవ్య వినియోగాన్ని తగ్గించడం ప్రస్తుతం అత్యంత అవసరమని పేర్కొన్నారు.

**రైతులకు ప్రత్యేక సూచనలు**

రైతులు రసాయన ఎరువులు, కెమికల్ పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలని ప్రధాని సూచించినట్లు సమాచారం. సేంద్రీయ వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని, భూసారాన్ని కాపాడాలని అన్నారు. సోలార్ పంపుల వినియోగాన్ని పెంచడం ద్వారా విద్యుత్ మరియు డీజిల్ వినియోగాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు.

**దేశ ప్రయోజనాల కోసం ప్రజల సహకారం అవసరం**

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న వేళ దేశ ప్రజలు ఐక్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చినట్లు సమాచారం. "దేశం కోసం చావడం కాదు దేశం కోసం బాధ్యతగా బతకాలి" అనే సందేశాన్ని ఆయన ఇచ్చినట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఆర్థిక క్రమశిక్షణ, ఇంధన ఆదా, స్వదేశీ ఉత్పత్తుల వినియోగం, అవసరం లేని ఖర్చుల నియంత్రణ ద్వారా దేశం ఈ సంక్షోభ పరిస్థితులను అధిగమించగలదని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు ప్రధాని మాటలు పాటిద్దాం దేశం అభివృ ద్ధి లో భాగస్వములుఅవుదాం

# ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు న్యాయం చేయాలి

- ..జీవో 17ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్

**పెద్దపల్లి, మే 11 ప్రజా జ్యోతి;;**

ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు న్యాయమైన వాటా కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్‌పర్సన్ శ్రీమతి దాసరి ఉష నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవో 17ను వెంటనే రద్దు చేయాలని, చేవెళ్ల మరియు కామారెడ్డి డిక్లరేషన్లను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన కాంట్రాక్టుల్ని తెలంగాణకు చెందిన కాంట్రాక్టర్లకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా మరియు కుటీర పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్లకు ఈఎండీ, సెక్యూరిటీ డిపాజిట్ (ఎస్‌డీ) నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్లకు సమన్యాయం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం పెద్ద కాంట్రాక్టర్లకే అవకాశాలు కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొలుమూరి శేఖర్, బీసీ జేఏసీ వైస్ ప్రెసిడెంట్ కొండి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, మహిళా కన్వీనర్ శిరవేణ స్వప్న, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ అలువాల రాజేందర్, విజయగిరి శ్రీనివాస్, బొల్లం భూమేష్, భూమయ్య, కన్నం రవి, ప్రసాద్, సంతోష్, శ్రావణ్, రఘు, రమేష్, హరికృష్ణ, నరసన్న, సాగర్, రాహుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కొడుకుని వెంటనే అరెస్ట్ చేసి రిమాండు కు తరలించాలి

- సిద్ధం వేణు మాజీ జెడ్ పీ టి సి

**ఇల్లంతకుంట మే 10(ప్రజ-జ్యోతి)**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కి రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అండగా నిలుస్తూ ఆయన కొడుకు భగీరథ్ ఫోక్సో కేసును నీరు గార్చే కుట్రలు జరుగుతున్నాయని ఇల్లంతకుంట మాజీ జెడ్ పీ టి సి సిద్ధం వేణు అన్నారు. సోమవారంరాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటమండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

మైనర్ బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడిన భగీరథ్ పై బాధితుల ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసి మూడు రోజులు గడుస్తున్నా ఇంకా అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హోం మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే పోలీసులు అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన బాలికతో పాటు వారి కుటుంబ సభ్యులపై పోలీసులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. పోక్సో కేసు కాకుండా సాధారణ కేసు నమోదు చేసి కేసు మొత్తాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. మంత్రుల కొడుకుల కైతే ఒక న్యాయం... ఇతరులకు మరొక న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. వెంటనే బండి సంజయ్ కొడుకు భగీరథ్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ని వెంటనే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో చట్టాలపై ప్రజలకు ఉన్న గౌరవం పూర్తిగా తగ్గిపోతుందన్నారు. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. భగీరథ్ కేసులో ఇంకా జాప్యం చేస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలకు దిగుతామని సిద్ధం వేణు హెచ్చరించారు.

## ప్రజల చెమటతో నాయకుల విలాసాలు..! కార్యకర్తల త్యాగాలతో రాజకీయ వారసుల రాజ్యం..!

**వీణవంక, మే 11(ప్రజాజ్యోతి )**

ప్రజాస్వామ్యం పేరుతో నడుస్తున్న రాజకీయాల్లో సామాన్య ప్రజల పరిస్థితి రోజురోజుకూ దయనీయంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు ఏమీ లేని నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత కోట్లాది రూపాయల ఆస్తులు, ఖరీదైన కార్లు, విలాసవంతమైన బంగ్లాలు, విదేశీ పర్యటనలు, బ్రాండెడ్ బట్టలు, లక్షల విలువ చేసే గడియారాలతో జల్సా జీవితం గడుపుతుంటే... వారిని నమ్మి జెండాలు మోసిన కార్యకర్తలు మాత్రం అప్పులు, కష్టాలు, నిరుద్యోగం, ఆత్మహత్యల మధ్య జీవనం సాగిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాయకుల పిల్లలు విదేశాల్లో చదువులు పూర్తి చేసి రాజకీయ వారసులుగా ఎమ్మెల్యేలు, ఎంపీలు అవుతుంటే... సామాన్య కుటుంబాల పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని ఉద్యోగాల కోసం తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఎన్నికల సమయంలో కార్యకర్తలుగా ఉపయోగించుకుని, తర్వాత వారిని మర్చిపోతున్న రాజకీయ సంస్కృతి పై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. “మన పిల్లలు కష్టాల్లో... వాళ్ల పిల్లలు అధికారాల్లో” అన్న భావన యువతలో తీవ్ర నిరాశను కలిగిస్తోంది. రాజకీయాలు ప్రజాసేవ కోసం కాకుండా సంపాదన కోసం మారిపోయాయా..? ప్రజల చెమటతో వచ్చిన డబ్బు కొందరి విలాసాలకు మారుతోందా..? అనే ప్రశ్నలు సామాన్యుల్లో వ్యక్తమవుతున్నాయి.ప్రజల కోసం పోరాడాల్సిన నాయకత్వం... ప్రజలనే బానిసలుగా మార్చే పరిస్థితి ఎప్పుడు మారుతుంది..? కార్యకర్తల త్యాగాలకు నిజమైన గౌరవం దక్కే రోజు ఎప్పుడు వస్తుంది..? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## బి.సి.టి.ఏ ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానం

**గంభీరావుపేట మే 11 (ప్రజా జ్యోతి)**

గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం .ప్రణవి గంభీరావుపేట మండల స్థాయిలో ఎస్ ఎస్ సి ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలవడంతో సోమవారం రోజున బీసీటీఏ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర భారతిలో జరిగిన సన్మాన కార్యక్రమంలో విద్యార్థి ప్రణవిని వారి తల్లి పద్మను సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి బీసీ సీనియర్ నాయకులు ఆర్ కృష్ణయ్య, బి.సి.టి.ఏ రాష్ట్ర అధ్యక్షులు కే.కృష్ణుడు నాగర్ కర్నూలు పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, తో



పాటు పలు రాజకీయ నాయకులు , మేధావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ కన్నాల పాఠశాలలో ప్రజా పాలన ఉత్సవాలు

- స్మైల్ ఫౌండేషన్ ఎన్జీవో సౌజన్యంతో డిజిటల్ ఎడ్యుకేషన్ కు - ఎల్ జి టీవీ బహుకరణ

**మంథని, మే 11 (ప్రజాజ్యోతి):**

మంథని మండలం కన్నాల జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రజా పాలన ఉత్సవాల్లో భాగంగా స్మైల్ ఫౌండేషన్ ఎన్జీవో సౌజన్యంతో పాఠశాల విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ అందించేందుకు ఎల్ జి టీవీ బహుకరించారు. విద్యార్థులకు డిజిటల్ విద్య కోసం అందించిన డిజిటల్ టీవీ సోమవారం గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ డిజిటల్ విద్యా కోసం విద్యార్థులకు సహకరించిన స్మైల్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నలుమాసు హరిప్రసాద్ మాట్లాడుతూ డిజిటల్ విద్యా ద్వారా ప్రపంచంలోని వింతలు విశేషాలు పరంగా తరగతి గదిలోనే విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచం మొత్తం చూపించడానికి డిజిటల్ విద్యా విధానం ఉపయోగపడుతుంద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వంగల కీర్తన, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంథని మధునయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కంచి పీఠం ఉత్తరాధికారి శ్రీసత్యచంద్రశేఖరేంద్ర సరస్వతి జన్మదినం.

**వేములవాడ,మే,11:ప్రజాజ్యోతి.**

కాంచీ కామకోటి పీఠం 71వ పీఠాధిపతిగా నియమితులైన శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారి జన్మదినోత్సవం ఆధ్యాత్మిక వేడుకగా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ప్రస్తుత పీఠాధిపతి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి వారసుడిగా బాధ్యతలు చేపట్టిన వీరు, కాంచీ పీఠం యొక్క ఉన్నతమైన ధర్మ ప్రచార సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ శుభ సందర్భంలో కాంచీపురంలోని మఠం ప్రాంగణంలో మరియు వివిధ ప్రాంతాలలో ఉన్న పీఠం శాఖలలో ప్రత్యేక హోమాలు, వేద పారాయణాలు, పూజలు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. సనాతన ధర్మ రక్షణలో పీఠాధిపతులు పోషిస్తున్న పాత్రను స్మరిస్తూ, గురు పరంపర పట్ల తమ కృతజ్ఞతను చాటుకోవడానికి వేలాది మంది భక్తులు ఈ వేడుకల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు అందుకుంటారు. భక్తి మార్గంలో యువతను నడిపిస్తూ, వేద విద్యల వికాసానికి కృషి చేస్తున్న ఉత్తరాధికారి వారి జన్మదినం పీఠానుచరులకు ఒక పవిత్రమైన పండుగ వంటిది.



## చెరువు నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని వినతి

**రామగిరి, మే 11 (ప్రజాజ్యోతి) :**


చెరువు నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని సోమవారం మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన ప్రజలు రామగిరి డిప్యూటీ తాసిల్దార్ మానసకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని చీమలచెరువు నీరు వృథాగా పోతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం చెరువు నిండి ఉన్నప్పటికీ చేపలను పట్టుకునేందుకు గ్రామ ముదిరాజ్ కులస్తులు ఇతర గ్రామాల వారికి లీజుకు ఇవ్వగా, వారు చేపలు పట్టేందుకు చెరువులోని నీటిని తూముల ద్వారా బయటకు విడిచిపెడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో భవిష్యత్తులో పంటలకు నీటి కొరత ఏర్పడే అవకాశం ఉందని, పశువులకు కూడా నీరు దొరకని పరిస్థితులు తలెత్తుతాయని తెలిపారు. ఈ విషయంపై అధికారులు విచారణ జరిపి చెరువు నీరు వృథా కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



## శాతవాహన ఫార్మసీ కళాశాలలో అనిమల్ హౌస్ ప్రారంభోత్సవం

**కరీంనగర్ టౌన్, మే 11 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ లోని మానేరు డామ్ పక్కన శాతవాహన ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారోత్సవాల సందర్భంగా "యానిమల్ హౌస్" ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ ప్రారంభోత్సవం చేస్తూ ఈ జంతు ప్రయోగశాల, జంతువులకు ఆశ్రయం కల్పించి వాటిని సంరక్షించడానికి, ప్రీ క్లినికల్ రీసెర్చ్ చేయడానికి, విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ, కొత్త ఔషధ ఆవిష్కరణలలో భద్రత, సమర్థతను నిర్ధారించడానికి బి ఫార్మసీ, ఎం ఫార్మసీలలో కొత్త ఆవిష్కరణలను చేయడానికి కొత్త పరిశోధనలను చేసి అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొనడానికి అధ్యాపకులకు ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ జంతు శాల ద్వారా ఏదైనా కొత్త ఔషధాన్ని కనుగొనినప్పుడు మనుషులలో ఉపయోగించడానికి ముందు దాని భద్రతను జంతువులలో పరీక్షించి నిర్వహించడానికి విద్యార్థులకు ఔషధ నిర్వహణ జీవ సంబంధమైన యంత్రాంగాల విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ పరిశోధనలో భాగంగా ఫార్మకాలజీకి ఈ జంతు శాల వెన్నెముక వంటిదని జీవ వ్యవస్థలో మనం వేసుకునే మందులు ఎలా తయారు చేయబడతాయి ఎలా పంపిణీ చేయబడతాయి అవి మానవ శరీరంపై ఏ రకంగా పని చేస్తాయో తెలియజేయడానికి ముందుగా జంతువులపై ప్రయోగాలు చేసిన తర్వాత ప్రచారంలోకి వస్తాయని, ఈ జంతుశాల వల్ల ఫార్మసీ పరిశోధనలలో మరింత ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీశైలం, సీడీసీ డీన్ డా. జాఫర్, డా. శ్రీవాణి, డా. నజీముద్దీన్ మున్వర్, అధ్యాపకులు డా. క్రాంతి, డా. అనిల్ డా.భాగ్యలక్ష్మి, డాక్టర్ శ్రీవిద్య, డా. అశ్విని, డా. అర్చన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో 43 కిలోల తూకం అంగీకరించం

- రైస్ మిల్లర్లు ఇబ్బంది పెడితే రైతులతో కలిసి ధర్నా చేస్తాం
- డీసీసీ అధ్యక్షులు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కరీంనగర్ టౌన్,మే 11(ప్రజాజ్యోతి )**



ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి అన్యాయం జరగనివ్వబోమని, 43 కిలోల తూకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం హెచ్చరించారు.రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టిన చోట తాను స్వయంగా రైతులతో కలిసి ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లోని ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతాంగ సమస్యలపై చర్చించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులకు అదనపు తూకాలతో అన్యాయం జరిగేదని, అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లుగా తప్పతాలు, కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు.ఈసారి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీపీఎస్ విధానం కారణంగా లారీల కొరత ఏర్పడి ధాన్యం కొనుగోళ్లు మందగించాయని తెలిపారు. దీనివల్ల రైతుల నుంచి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ధాన్యం సేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లు వద్ద ప్రత్యేక అధికారులను నియమించాలని, మండల స్థాయిలో పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. ప్రతిరోజూ సమీక్ష నిర్వహించేందుకు ప్రత్యేక డాష్‌బోర్డ్ ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. గత రెండేళ్లలో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.1.60 లక్షల కోట్ల బడ్జెట్ ఖర్చు చేసిందని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్, ఇన్‌పుట్ సబ్సిడీల రూపంలో పెద్ద ఎత్తున నిధులు విడుదల చేశామని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేస్తున్నప్పటికీ కొంతమంది రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. సమస్యలు కొనసాగితే భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేస్తున్నారని, ఆ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాకపోతే రైతుల పక్షాన ఉద్యమం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉప్పుల అంజన్ ప్రసాద్, ముత్యం శంకర్, కోల రమేష్, జవ్వాజి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఎడ్యుకేషన్ వీక్

- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

**గంభీరావుపేట మే 11 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ మరియు పీజీ కళాశాలలో సోమవారం రోజున తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల మొదటిరోజు "ఎడ్యుకేషన్ వీక్ " కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్. విజయలక్ష్మి అధ్యక్షతన, పోస్టర్ ప్రజెంటేషన్ సు మరియు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ గంభీరావుపేట వింగ్స్ గ్లోబల్ సొల్యూషన్స్ డి డి యు జీకే వై వారితో అవేర్నెస్ ప్రోగ్రామ్స్,,సెమినార్స్ వర్క్ షాప్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగ్,ఇండస్ట్రీ ఇంటరాక్షన్,ప్లేస్మెంట్ మరియు ఓరియెంటేషన్, స్కిల్ డెవలప్మెంట్ ఇవ్వడానికి జాబ్ మేళాలు నిర్వహించడం కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ తెలియజేశారు. అదేవిధంగా కళాశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. ఎం.ప్రభాకర్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్. వై.ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఒ. ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్.జె.శ్రావణ్ కుమార్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఆదివిష్ణు డబ్ల్యూ ఈ సి కోఆర్డినేటర్ వి.వాణి, డాక్టర్. కే.వి.బిక్షమయ్య, మనోహర్,శ్రీనివాస్,సూచరణ్, కృష్ణ ప్రసాద్, మహేష్, భార్గవి, దీపికా, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థినీ లు పాల్గొన్నారు.



## టేకుర్తి మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్ ప్రారంభం

**ఇల్లందకుంట, మే 11 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ చేపట్టిన విద్యా వారోత్సవాలు టేకుర్తి మోడల్ స్కూల్లో ప్రారంభమయ్యాయి. తొలి రోజు సందర్భంగా తెలంగాణ విద్యాశాఖ, సర్వ శిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన కిచెన్ షెడ్డును గ్రామ సర్పంచ్ తోడేటి శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ డి. అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ ప్రవీణ్, గ్రామ సెక్రటరీ సురేష్, హెచ్ఎం శ్రీనివాస్‌రావు, జైపాల్ రెడ్డి, ప్రసాద్, నూనె రమేష్, సంధ్యారాణి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు



# పంటల సాగులో ఫెర్టిలైజర్స్ వాడకాన్ని నియంత్రించాలి

- ఆదివారం పేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు
- అన్నదాతల అవగాహన కార్యక్రమం

**రామగిరి, మే 11 (ప్రజాజ్యోతి) :**



పంటల సాగులో ఫెర్టిలైజర్స్ వాడకాన్ని నియంత్రించి, నేల సారవంతాన్ని కాపాడుకోవాలని జగిత్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లా గౌడ్ సూచించారు. రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు-అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వినియోగించడం వల్ల సాగు ఖర్చు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు. అవసరానికి తగ్గట్టే రసాయనాలు వినియోగించి ప్రకృతిని రక్షించాలని సూచించారు. వరితో పాటు ఆయిల్ పామ్ వంటి ఇతర పంటలు సాగు చేయడం, పంట మార్పిడి పాటించడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయం పొందవచ్చని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ నవీన్, రైతులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...


**కోనరావుపేట, మే .11(ప్రజా జ్యోతి)**

కొనరావుపేట మండలం గోవిందారావు పేట తండా గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చ కాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపల్లీచీకురాయి నూతన బీటీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


**పెద్దపల్లి ప్రతినిధి మే 11 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి పట్టణంలోని రంగంపల్లి నుండి చీకురాయి వరకు రూ.3 కోట్ల వ్యయంతో చేపడుతున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులను తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణ పనుల నాణ్యత, వేగం, ప్రజలకు కలిగే సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనులు నిర్దేశిత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ నాగిళ్ళ మల్లయ్య, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ లో భక్తులురద్దీ.

**వేములవాడ,మే,11:ప్రజాజ్యోతి.**



వేములవాడ పట్టణం లో శ్రీ రాజా రాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం అయినా బీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రోజున ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ అధికముగా యున్నది హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా హనుమాన్ భక్తులు అనాయితీగా రాజన్నను దర్శనం చేసుకొని శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనం చేసుకుని మాల విరమణ చేస్తారు అధికారులు భక్తులు కు సకల సౌకర్యాలు కల్పించినారు

# పోతారం పేద రైతుల భూమి మోకా సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వాలి..

- **అసలు సాగుదారులకు న్యాయం చేయాలని కలెక్టర్ కార్యాలయం ముందు రైతుల ధర్నా..**

**ముత్తారం, మే11 (ప్రజాజ్యోతి)**




మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పేద రైతులు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.పోతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 59 మరియు మైదంబండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 113లో ప్రభుత్వాన్ని మోసం చేసి కొందరు అక్రమార్కులు ఎలాంటి అసైన్మెంట్ కమిటీ ఆమోదం లేకుండా అక్రమంగా పొందిన పట్టాలను వెంటనే రద్దు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వారు ప్రభుత్వం ,బ్యాంకుల నుండి పొందిన మార్ట్ గేజ్,క్రాప్ లోన్లు,రైతు భరోసా నగదును వెంటనే ప్రభుత్వానికి బదిలీ చేయాలని.అలాగే గత 50 సంవత్సరాలుగా అట్టి భూమిలో మోక మీద సాగు చేస్తున్న నిరుపేద రైతులకు ప్రభుత్వం సత్వరమే పట్టాలు ఇప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.తమ పూర్వీకుల కాలం నుండి భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నప్పటికీ ఇప్పటివరకు తమకు పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కొందరు అధికారులు రెవిన్యూ శాఖలో పనిచేసిన మాజీ వీఆర్వో సహకారంతో ప్రభుత్వాన్ని మోసం చేసి అక్రమ పట్టాలకు తెరలేపారని రైతులు అన్నారు. వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అక్రమ పట్టాలతో కోట్ల రూపాయలు స్వాహా చేసి ప్రభుత్వాదాయానికి గండి కొట్టిన అక్రమార్కులను చట్ట పరంగా శిక్షించాలని,వారిని వెంటనే విధుల్లో నుండి తొలగించాలని లేదంటే ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రామానికి వచ్చి విచారణ జరిపి అక్రమార్కుల ఆట కట్టించి,పేద రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అక్రమార్కులకు చట్టపరంగా శిక్షలు తప్పవనీ అదనపు కలెక్టర్ వేణు అక్రమ పట్టాలతో ప్రభుత్వాదాయానికి గండి కొట్టిన అక్రమార్కుల నుండి రెవిన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని,ధర్నా చేస్తున్న రైతులు అధైర్య పడవద్దని వారం రోజుల్లో విచారణ జరిపి తగు న్యాయం చేస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష,దళిత సంఘం డివిజన్ నాయకులు ఊట్ల శ్రీనివాస్,పోతారం గ్రామ బాధిత రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# మాతృ మరణాల నివారణపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష

**పెద్దపల్లి ప్రతినిధి, మే 11 ప్రజా జ్యోతి:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో సోమవారం మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇటీవల సంభవించిన మాతృ మరణ ఘటనపై సమావేశంలో సమగ్ర సమీక్ష చేపట్టారు. మాతృ మరణానికి దారితీసిన సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత పరిస్థితులతో పాటు గర్భిణీకి అందిన వైద్య సేవలు, ఆరోగ్య పరీక్షల స్థితి, అత్యవసర రవాణా సేవల్లో ఏవైనా ఆలస్యాలు చోటుచేసుకున్నాయా అనే అంశాలను వివిధ కోణాల్లో విశ్లేషించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. మాతృ మరణాల నివారణ, తల్లీశిశు ఆరోగ్య పరిరక్షణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. హై రిస్క్ గర్భిణీలు వైద్యులు సూచించిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీలకు అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు, డయాగ్నొస్టిక్ సేవలు, స్కానింగ్ సదుపాయాలు, ప్రసవ సేవలు సమర్థవంతంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఎల్లప్పుడూ సేవలకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీలు 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వి. వాణిశ్రీ, వైద్య అధికారులు డాక్టర్ లక్ష్మీ భవాని, మేడారం పీహెచ్‌సీ వైద్య అధికారి డాక్టర్ సుష్మిత, సంబంధిత సిబ్బంది, మాతృ మరణ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో కిచెన్ షెడ్ ప్రారంభించిన సర్పంచ్

**చొప్పదండి, మే 11 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్‌ను గ్రామ సర్పంచ్ మావురం సుగుణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కిచెన్ షెడ్ నిర్మాణంతో వంట ప్రక్రియ మరింత సురక్షితంగా, ఆరోగ్యకరంగా జరుగుతుందని అన్నారు. పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని వంట సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిమ్మల రేవతి,సర్పంచ్ మావురం సుగుణ, మండల విద్యాధికారిణి గద్దం జ్యోతి , కాంప్లెక్స్ హెచ్ఎం దినకర్, ఉపాధ్యాయిని పద్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ బైర లలిత,గ్రామ కార్యదర్శి సల్మాన్,ఉపసర్పంచ్ కూకట్ల జలజరాజేశం, కారోబార్ పులి రాజేందర్, సీఆర్పీ వీరేశం, వార్డు మెంబర్లు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులపై అదనపు భారం వేయడం తగదు

- **తాజా మాజీ ఎం పి పి చిలుక రవీందర్**

**చొప్పదండి, మే 11 (ప్రజాజ్యోతి):**



చొప్పదండి మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులపై అదనపు భారం మోపుతున్న తీరు బాధాకరమని తాజా మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం ఒక సంచిలో 40 కిలోల 700 గ్రాముల వద్దు మాత్రమే ఉండాలని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ, కొన్ని కొనుగోలు కేంద్రాలలో 43 కిలోలు నింపితేనే ధాన్యం దించుకుంటామని రైతులను ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఇప్పటికే పెట్టుబడులు, ప్రకృతి సమస్యలు, అప్పుల భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద ఇలా అదనపు బరువు వేయించడం పూర్తిగా అన్యాయమన్నారు. కొంతమంది రైతులు 41 కిలోలు, 42 కిలోలు వరకు కూడా ఓపికతో భరించినా, మరింత బరువు వేయాలని బలవంతపెట్టడం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రైతుల నుంచి బలవంతంగా అదనపు బరువు వేయించకుండా చర్యలు తీసుకోవాలని, లేకుంటే రైతులతో కలిసి ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# బండి సంజయ్ ను వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**చొప్పదండి, మే 11 (ప్రజాజ్యోతి):**

కేంద్ర మంత్రివర్గం నుండి బండి సంజయ్ కుమార్ ను వెంటనే భర్తరఫ్ చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై 17 ఏళ్ల మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు పెట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయినా చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన కాంగ్రెస్ నాయకులు నోరెందుకు మెదపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనర్ బాలిక ఫిర్యాదు వంటి అత్యంత సున్నితమైన అంశంలో ప్రభుత్వం, పోలీసులు అత్యంతబాధ్యతాయుతంగా వ్యవహరించి బాధితురాలికి తక్షణ న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.మైనర్ బాలిక ఫిర్యాదు నమోదై కేసు ఉన్నప్పటికీ బండి భగీరథ్ ఇప్పటికీ ఎక్కడ ఉన్నాడు..? ఎందుకు అరెస్టు చేయడం లేదు..? చట్టం సామాన్యులకు ఒకలా, అధికార పార్టీలకు మరోలా అమలవుతుందా..? అని, సుంకె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల భద్రత, బాలికల రక్షణ గురించి గొప్పలు చెప్పుకుంటూ ఇలాంటి కీలక వ్యవహారాల్లో ఎందుకు మౌనం పాటిస్తోందని మండిపడ్డారు.బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసును అత్యంత ప్రాధాన్యతతో తీసుకొని, రాజకీయ ఒత్తిళ్లు లేదా హోదాలు పక్కనపెట్టి వెంటనే బండి భగీరథ్‌ను అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మైనర్ బాలికకు న్యాయం జరగకపోతే ప్రజల్లో చట్టంపై విశ్వాసం దెబ్బతింటుందని హెచ్చరించారు.పోలీసులు పూర్తి పారదర్శకతతో విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి భరోసా కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం మహిళా, బాలల రక్షణ విషయంలో మాటలు కాకుండా చేతల్లో చూపించాలని సుంకె స్పష్టం చేశారు. మోడీ సభలో చోటే బాయ్ బంధం మరోసారి బయటపడిందని అన్నారు.బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని ఆయన తెలిపారు.






## మహాత్మానగర్ మహిళా పొదుపు సహకార సంఘం 19వ వార్షిక మహాసభ

**తిమ్మాపూర్ మే 11 ( ప్రజాజ్యోతి ) :-**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని మహాత్మా నగర్ మహిళ పొదుపు సహకార సంఘం యొక్క 19వ వార్షికోత్సవ మహాసభను సోమవారం ఘనంగా నిర్వహించారు.మహిళల అభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. అనంతరం తిమ్మాపూర్ నుండి వచ్చిన అధ్యక్షరాలు సభ్యురాలు ఎన్నికలు నిర్వహించగా నూతన డైరెక్టర్లుగా కర్ర శైలజ,ఈగ ఉమా సిలగాని లలిత, బుర్ర సుగుణ ఎన్నికయ్యారు.అధ్యక్షురాలుగా దొనపాటి సంధ్య ఎన్నికయ్యారు మహిళా సహకార పోపు సంఘ కృషికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## సైన్స్ ల్యాబ్ లతో శాస్త్రీయ విజ్ఞానం పెంపు

- **ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్ మే 11 ( ప్రజాజ్యోతి ) :-**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్ ను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ ల వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. విద్యార్థులకు ఆధునిక విద్యా సదుపాయాలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, లక్ష్మిదేవిపల్లి, గొల్లపల్లి, జూగుండ్ల గ్రామాల సర్పంచులు నీలం చంద్రారెడ్డి, ఎం.స్వరూప తిరుపతి, పురం శ్వేత కిరణ్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, రెడ్డిగాని రాజు,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ ధర్మం ,న్యాయం ఎక్కడ..... బిఆర్ఎస్ నాయకుల సూటి ప్రశ్న...

**ఎల్లారెడ్డిపేట మే 11 (ప్రజా జ్యోతి)**




ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు అందే సుభాష్ బండి సంజయ్ పై ఘాటుగా విమర్శించారు . నీ కుమారునికో న్యాయం ప్రజలకు న్యాయమా తగునా 17 సంవత్సరాల మైనర్ బాలికపై పోక్సో చట్టం నమోదైన 36 గంటలు గడిచిన ఇంతవరకు అరెస్ట్ చేయకుండా అడ్డుపడుతున్నావు ఇది నీకు తగునా అని తీవ్రంగా విమర్శించారు. ఆడపిల్లకు న్యాయం జరగకుండా అడ్డుపడుతూ నైతిక విలువలు లేవు అని భగీరథులు వెంటనే అరెస్టు చేయాలని ఒక ప్రకటన చేశారు .ఫోక్స్ కు చట్టం నమోదయి 36 గంటలైనా ఇంతవరకు అరెస్ట్ చేయలేదని అడ్డుపడుతున్న బండి సంజయ్ వెంటనే హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన కోరారు. స్థానిక భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మౌనంగా ఉండడం ఎంతవరకు సమంజసం ప్రశ్నించారు ఈ సమావేశంలో వరస కృష్ణారి పిల్లి కిషన్ అందే సురేష్ తదితరులు పాల్గొన్నారు

## గంజి వాగు హై లెవెల్ వంతెన వెంటనే పూర్తి చేయాలి కలెక్టర్ వినతి

**బోయినిపల్లి,మే 11 (ప్రజా జ్యోతి):**

బోయినిపల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో గంజి వాగు వద్ద ఉన్న హై లెవెల్ వంతె పనులు మధ్యలోనే నిలిపివేసి దాదాపుగా 5నెలలు గడిచినది. వర్షాకాలం సమీపిస్తుండడంతో జూన్ నెలలో వర్షాలు మొదలవడం జరుగుతుంది. కావున చిన్నపాటి వర్షానికి గంజి వాగు ప్రవాహం ఉధృతంగా పెరిగి పూర్తిగా రాకపోకలు నిలిచిపోతాయి. దాదాపుగా రెండు నియోజకవర్గాల ప్రజలకు రాకపోకలు నిలిచిపోయి గ్రామాలలో ఉన్న ప్రజలకు, వ్యవసాయ కూలీలకు, వేములవాడ వెళ్లే భక్తులకు, ముఖ్యంగా గర్భిణీ, అనారోగ్య సమస్యలతో ఉన్నవారికి, స్త్రీలకు వృద్ధులకు నిత్యం స్కూలుకు వెళ్లే విద్యార్థులకు వంతెన పూర్తి కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనితో ఒక్కోసారి వారం 10 రోజులు పాటు గ్రామంలోనే ఎటు వెళ్లలేక బందీగా ఉండిపోవడం జరుగుతుంది. కావున దయానియులైన తమరు స్తంభంపల్లి గంజి వాగు వద్ద హైలెవెన్ వంతెన పనులు వెంటనే పూర్తి చేపట్టేలా చొరవ తీసుకొని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి రెండు నియోజకవర్గాలు, చొప్పదండి మరియు వేములవాడ ప్రజల కష్టాలను తీర్చాలని మా యొక్క మనవి. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కెనపల్లి కరుణాకర్, వార్డ్ మెంబర్ అక్షనపల్లి మధుకర్, న్యాయవాది అక్కనపెల్లి అజయ్ కుమార్, మరియు ఎర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





## వీవో భవననిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజ

**తిమ్మాపూర్ మే 11 (ప్రజాజ్యోతి) :-**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం బాలయ్యపల్లి గ్రామంలో వీవో భవన నిర్మాణ పనులకు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల సమావేశాలు, గ్రామ స్థాయి కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు,ఆర్థిక కార్యకలాపాల నిర్వహణకు ఈ తరహా కేంద్రాలు ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర,తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్,పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, రెడ్డిగాని రాజు,రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మహాశక్తి గర్జన సభను విజయవంతం చేయాలి.

**ధర్మారం,మే11(ప్రజా జ్యోతి న్యూస్):**



మాదిగ మహాశక్తి ఆధ్వర్యంలో ఈ నెల 17న పెద్దపల్లి ఎంబీ గార్డెన్‌లో నిర్వహించనున్న “మాదిగ మహా శక్తి గర్జన” సభను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ధర్మారం మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాదిగ మహా శక్తి నాయకుడు మామిడిపల్లి బాపయ్య మాట్లాడుతూ, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మరియు ఆసం పెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ నిర్వహించబడుతున్నదని తెలిపారు. ధర్మారం మండలం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు సభకు తరలిరావాలని కోరారు.ఈ సందర్భంగా కుక్క అశోక్ మాట్లాడుతూ, మాదిగ సమాజాన్ని రాజకీయ పార్టీలు కేవలం ఓట్లకే పరిమితం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో75 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ రాజకీయంగా తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్నారు.భవిష్యత్తులో మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించే పార్టీలకే మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో కొంకటి లింగమూర్తి, బొసలి మహేష్‌బాబు,ఉల్లి మహేష్‌బాబు,చొప్పదండి సతీష్,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు చెన్న కుమారస్వామి,వడకపురం రవి,వర్కపూరం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం

**కరీంనగర్ ఎడ్యుకేషన్, మే 11( ప్రజాజ్యోతి )**



స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో గత ఐదు రోజులుగా వేడుకగా నిర్వహిస్తున్నటువంటి సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం ముగిసింది.అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వారి పరివారంతో, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎల్.రాజ భాస్కర్ రెడ్డి తో కలిసి ముగింపు సందర్భంగా వారు మాట్లాడారు. సుందరకాండ ఒక గొప్ప రచన అని దీనిని ప్రతి ఒక్కరూ* *ఏకాగ్రతతో, శ్రద్ధతో పఠించాలన్నారు.

రామాయణం మహా అద్భుతమైన కావ్యమని మరియు రామాయణంలోని విషయాలను సమాజంలో అమలుపరచినట్లయితే ప్రతి రంగంలోనూ విజయాలను నమోదు చేయగలుగుతామని తద్వారా ఉత్తమమైన స్థానాన్ని సైతం కైవసం చేసుకోగలుగుతామని పేర్కొన్నారు.

డా.ఎల్ రాజభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆధ్యాత్మికత పెంపొందిస్తున్నటువంటి నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందిస్తూ భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలను చేపట్టి భారతీయ సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని కోరారు*

*ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు సంధి తిరుపతి రెడ్డి , వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆలయాల కమిటీ సభ్యులుగా పాల్గొని శ్రీరాముని విశిష్టతను తెలుసుకున్నారు మరియు సుందరకాండ ప్రవచన అద్భుతాన్ని ఇతరులకు తెలియపరస్తామని మరియు అమలుపరిచే విధంగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ముగింపు కార్యక్రమం సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించినపలు నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

- **జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ**

**చొప్పదండి, మే 11 ( ప్రజాజ్యోతి):**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే హిందూ ఏక్తా యాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాయంత్రం నాలుగు గంటలకు పట్టణంలోని వైశ్య భవన్ నుండి ర్యాలీ ప్రారంభమవుతుందని, ర్యాలీలో భారీ హనుమాన్, సీతా, రాముడు, లక్ష్మణుడు ప్రతిమల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర కర్ణాటక తమిళనాడు ఢిల్లీ తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులు హాజరై వారి కలలను ప్రదర్శిస్తుంటారని అన్నారు. కరీంనగర్ పట్టణం మొత్తం కాషాయంతో, కళాకారులతో నిండిపోతుందని హిందూ బంధువులు, హనుమాన్ భక్తులు, మహిళలు, కళాకారులు పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## టీ డబ్ల్యూ జె ఏఫ్ కార్యవర్గ సభ్యునికి సన్మానం.

**వేములవాడ,మే,11:ప్రజాజ్యోతి.**

వేములవాడ పట్టణం లో టి డబ్ల్యూ జె ఎఫ్ ప్రెస్ క్లబ్ సభ్యులు బొడ్ల భారత్ బాబు పెండ్లి రోజు సందర్భంగా వారి స్వగృహం లో టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్షులు బొప్ప బిక్షపతి ఆధ్వర్యంలో టి డబ్ల్యూ జె ఎఫ్ కార్యవర్గం పాలు గౌని ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమం లో మాజీ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్,ఉపాధ్యక్షులు కవ్వల సురేందర్ కార్యదర్శి చింతాల శ్రీనివాస్ సిర్రం ప్రసాద్ కార్యవర్గ సభ్యులు చెక్రదారి దేవేందర్ రాజు నరకట్ల మధు కొమురవెల్లి మునిష్ సిద్ధంశెట్టి వేణు కోటగిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలనలో భాగంగా నూతన భవన నిర్మాణ పూజ కార్యక్రమం..

- **ప్రాథమిక పాఠశాల లో విద్య వ్యవస్థను మెరుగుపరచడం మే లక్ష్యంగా చర్యలు..**
- **మండల విద్యాధికారి హరిప్రసాద్..**

**ముత్తారం మే,11 (ప్రజాజ్యోతి)**

మండలంలోని జిల్లాల పల్లి ప్రాథమిక పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మండల విద్యాధికారి హరిప్రసాద్ పాల్గొని సోమవారం రోజు భూమి పూజ కార్యక్రమం చేశారు మండల విద్యాధికారి గ్రామ సర్పంచ్ మాట్లాడారు. ప్రజా పాలనలో భాగంగా విద్యా వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా నూతన తరగతి గదుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కుల్ల రాజేందర్, ఉపాధ్యాయులు జినుకల వెంకటేష్, సెక్రటరీ శ్రీనివాస్, ఉప సర్పంచ్ శ్రీవాణి ప్రవీణ్, వార్డు సభ్యులు గడ్డం గట్టయ్య, అనవేనా తిరుమల, సిద్ధ సమ్మయ్య, గ్రామ పెద్దలు గడ్డం రఘుపతి, జన్నె రామచంద్రం, పన్నాల సురేష్, శ్రీనివాస్, కనుకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ, విద్యా అభివృద్ధికి ఇది ఒక మంచి అడుగు అని అభినందించారు.



## భవిత సెంటర్ ప్రారంభించిన సర్పంచ్ రాజేశ్వరి

**ధర్మారం,మే11(ప్రజా జ్యోతి న్యూస్):**



ప్రజాపాలన ప్రగతి -ప్రణాళిక విద్యా వారోత్సవాల సందర్భంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భవిత సెంటర్‌ను సోమవారం ధర్మారం సర్పంచ్ ద్యాగేటి రాజేశ్వరి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, మండలంలో మొత్తం 100 మంది ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉన్నారని తెలిపారు.ధర్మారం ప్రాథమిక పాఠశాలలోనే 13 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలు చదువుతున్నారని,వారి సౌకర్యార్థం మండల కేంద్రంలో భవిత సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఐఈఆర్పి రమ్య పిల్లల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ప్రశంసించారు.వారానికి రెండు రోజుల పాటు ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్నామని,తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం ఫిజియోథెరపిస్టు డాక్టర్ దిలీప్ విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎలిగేటి మల్లేశం,వార్డు సభ్యులు,ప్రజాప్రతినిధులు, కార్యదర్శి రాజేందర్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు షీలా, ప్రధానోపాధ్యాయులు మల్లారెడ్డి,ఉపాధ్యాయులు, ఐఈఆర్పి రమ్య, తల్లిదండ్రులు,ఎంఐఎస్, సీసీఓ,ఆర్‌పీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదబాధితుడికిమొకిలాసీఐసాయం

**శంకర్ పల్లి మే 11(ప్రజాజ్యోతి న్యూస్):**

నార్సింగ్ పరిధిలోని మేఖానడ్డ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గుర్తుతెలియని వ్యక్తిని ఆసుపత్రికి తరలించి మొకిలా పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాస్ మానవత్వం చాటుకున్నారు. సోమవారం పోలీస్ స్టేషన్కు వెళ్తున్న సమయంలో రోడ్డుపై ప్రమాదానికి గురై గాయాలతో పడిఉన్న వ్యక్తిని ఆయన గమనించారు. వెంటనే తనతో ఉన్న కానిస్టేబుల్ నరేందర్ సహాయంతో గాయపడిన వ్యక్తిని ఆటో ద్వారా నార్సింగ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## న్యూ కొత్తపల్లిలో గ్రామసభ నిర్వహణ

**ధర్మారం,మే11(ప్రజాజ్యోతి న్యూస్):**



ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ నందాల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి కీలక తీర్మానాలు చేశారు. గ్రామంలో వీధి దీపాల ఏర్పాటు,రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్టోర్ రూం ఏర్పాటు వంటి అంశాలను సభలో ప్రస్తావించారు.అలాగే వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు పంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,వార్డు సభ్యులు అగిడి సతీష్,అగిడి సోనియా,జెట్టి మానస, జూపాక అరుణ,మాదని రజిత తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు.

- **కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి..**

**కొనరావుపేట, మే.11(ప్రజాజ్యోతి)**



మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉంటుందని డ్రైవర్ తో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం కలుగుతుందని కొనరావుపేట ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి అన్నారు. కోనరావుపేట మండలం వెంకట్రావుపేట క్రాస్ రోడ్ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ పై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఇందులో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బడి పక్కనే ఇటుక బట్టి. బడికి పోయేది ఎట్లా.? కాలుష్యం కోరల్లో బలై పోతున్న .విద్యార్థులు.

**కాల్వ శ్రీరాంపూర్ మే 11 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. ఎస్సీ కాలనీలో గల .ప్రాథమిక పాఠశాల పక్కనే .సిమెంట్ ఇటుక బట్టి ఉండడంతో. ఇటుక పట్టి నుండి. వెదజల్లే కాలుష్యంతో పాటు. శబ్ద కాలుష్యంతో. విద్యార్థులు .చుట్టుపక్కల. నివాసం ఉంటున్న. ప్రజలు అనారోగ్యాలకు. గురికావాల్సి వస్తుం దని. విద్యార్థులు. చుట్టుపక్కల . ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటుకలు తయారు చేసే మిషన్ శబ్దంతో. విద్యార్థులకు ఉపాధ్యాయులు. విద్యాబోధన చేస్తున్నప్పటికీ .శబ్ద కాలుష్యం వల్ల సక్రమంగా వినపడక విద్యను బోధించే ఉపాధ్యాయులు. విద్యార్థులు ఇబ్బందులకు .గురికావాల్సి వస్తుందని విద్యార్థులు. ఉపాధ్యాయులు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు డస్ట్ వల్ల. వాతావరణం కాలుష్యం. అయి. అనారోగ్యాలకు. గురికావాల్సి వస్తుందని. వాపోతున్నారు. దీనితో ఆ పాఠశాలకు వెళ్లేందుకు. విద్యార్థులు వెనుకంజ వేస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి ఇదొక కారణం అయిందని. గత్యంతరం లేక. కూలి పని చేసే .కూలీలు అప్పులు చేసి ప్రైవేటు పాఠశాలలకు. పంపించవలసి వస్తుందని వాపోతున్నారు. గత ఏళ్ల నుండి యధాచగా. ఈ దండ కొనసాగిస్తున్నప్పటికీ. సంబంధిత రెవెన్యూ .మైనింగ్ అధికారులు. ఏమి పట్టనట్లు. వ్యవహరిస్తున్నారని. పలువురు విమర్శిస్తున్నారు. మామూళ్లు. పుచ్చుకొని . చూసి చూడనట్లు వదిలేస్తున్నారని. పలువురు. ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు. మామూళ్లు. పుచ్చుకోకుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని. పలువురు. ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా. సంబంధిత అధికారులు .ప్రజాప్రతినిధులు .చర్య తీసుకొని .బడి పక్కనే గల. ఇటుక బట్టి నీ. తొలగించాలని. విద్యార్థులు వారి . తల్లి.తండ్రులు. చుట్టుపక్కల నివాసం. ఉంటున్న ప్రజలు .కోరుతున్నారు.






# పెద్దపల్లి అభివృద్ధికి భారీ ఊతం

- **..మినీ ట్యాంక్‌బండ్, బీటీ రోడ్డు, ఓపెన్ జిమ్ పనులకు శ్రీకారం**

**పెద్దపల్లి, ప్రతినిధి మే 11 ప్రజా జ్యోతి;**

పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించి, కొనసాగుతున్న పనులను పరిశీలించారు. మొదటగా పెద్దపల్లి చీకురాయి టర్నింగ్ నుండి రూ.3 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను విప్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న ఓపెన్ జిమ్ పనులను ప్రారంభించారు. అలాగే బంధంపల్లి చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.3.14 కోట్లతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంగా బంధంపల్లిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు, సుల్తానాబాద్, బంధంపల్లి చెరువులను ట్యాంక్‌బండ్‌లుగా అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో శరవేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



